# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**<u>పత్రికా ప్రకటన.</u>** **తేదీ.<u>21.09.2025.</u>**

**దసరా ఉత్సవాల సందర్భంగా ఆనవాయితీ ప్రకారం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., దంపతులు**

విజయవాడ నగరంలో ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ది.**<u>22.09.2025వ</u>** తేదీ నుండి **<u>02.10.2025</u>**వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేడుకలను పురస్కరించుకుని పోలీస్ వారి ఆడపడుచు అయిన అమ్మవారికి అనాదిగా వస్తున్న అనవాయితీ ప్రకారం సాంప్రదాయ నేపథ్యంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారు సతీ సమేతంగా ది**<u>.22.09.2025</u>**వ తేదీ సాయంత్ర సమయంలో శ్రీ కనకదుర్గ అమ్మవారికి చీరా, సారెను సమర్పించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ముందుగా పోలీస్ కమీషనర్ దంపతులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణంలోని రావి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మేళతాళాలతో అంగరంగ వైభవముగా ఊరేగింపుతో అమ్మవారికి చీర, సారెను తీసుకుని శ్రీ కనకదుర్గ గుడికి వెళ్ళగా, ఈ.ఓ. శ్రీ శీనానాయక్ గారు మరియు ఆలయ వైదిక కమిటీ వారు నగర పోలీస్ కమీషనర్ దంపతులను సాదరంగా ఆహ్వానం పలికి పరివేట్టంతో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ నగర పోలీస్ కమిషనర్ గారు సతీ సమేతంగా అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారితో పాటు, డి.సి.పి.లు శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్ గారు, శ్రీ తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్.గారు, ఉదయరాణి ఐ.పి.ఎస్. గారు, ఏ.డి.సి.పి.లు, ఏ.సి.పి.లు, ఇనస్పెక్టర్లు, ఎస్.ఐలు మరియు పోలీస్ అధికారులు, వారి కుటుంబ సభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

*** * ***